**మహేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మంత్రి సీతక్క**




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు**




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 255 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- గురువారం 11 సెప్టెంబర్ 2025

# రక్షణ శాఖ భూములివ్వండి

## రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి

**హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి**

**అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం**

**మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్**

**రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ**

**లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం**

**రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ**

**చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 10 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారుఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.. **మిగతాది 2లో...**

# ‘ఎక్సర్‌సైజ్ జాపడ్’

## భారత్-రష్యా సైనిక విన్యాసాలు

**ట్రంప్ హెచ్చరికలు బేఖాతరు..**



**రష్యాతో కలిసి సైనిక విన్యాసాలు ప్రారంభించిన భారత్**

**‘ఎక్సర్‌సైజ్ జాపడ్’ పేరుతో వారం రోజుల పాటు కసరత్తు**

**నిజ్నీ నగరంలో జరుగుతున్న సంయుక్త సైనిక విన్యాసాలు**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 10 (పీసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయంగా అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవుతున్నప్పటికీ, భారత్ తన చిరకాల మిత్రుడు రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. రష్యా నుంచి ఈరోజు ‘ఎక్సర్‌సైజ్ జాపడ్’ పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను ప్రారంభించాయి.రష్యాలోని నిజ్నీ నగరంలో ఉన్న ములినో ట్రైనింగ్ గ్రౌండ్‌లో ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. **మిగతాది 2లో...**

## దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా ‘స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే’

**రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో సీఈసీ కీలక భేటీ**

**జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా సవరణ**

**ఈసీ చర్యను సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనం**



# జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

## సమీక్షా సమావేశంలో కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్ 10 (పీసిడబ్ల్యూ న్యూస్):**అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్ర యాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటు-కు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. **మిగతా 2లో...**



# ఆర్మీ చేతుల్లోకి నేపాల్ పాలన

**రాజ్యాంగాన్ని తిరగారాయాలంటున్న జెన్ జడ్**

**సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్**



**ఖాట్మండ్,సెప్టెంబర్ 10 (పీసిడబ్ల్యూ న్యూస్):** హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్-జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. **మిగతా 2లో...**

# రాజీనామా ప్రసక్తే లేదు..

**ఏం చేసుకుంటారో చేసుకోండి: రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు**

**ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదని స్పష్టం చేసిన రాజాసింగ్**

**ఏం చేసుకుంటారో చేసుకోండంటూ ఎమ్మెల్యే వ్యాఖ్య**

**బీజేపీలో కొందరు నేతలు పదవుల కోసం చూస్తూ మాట్లాడటం లేదన్న రాజాసింగ్**

**పార్టీ తప్పు చేస్తే మాత్రం తాను ఎదురుతిరుగుతానని వెల్లడి**




# జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ రానట్టే

**భారీ ఆదాయం కోల్పోవడమే**

**ప్రధాన అడ్డంకి అని వెల్లడి**

**స్పష్టం చేసిన కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ సంజయ్ అగర్వాల్**

**రాష్ట్రాలు అంగీకరిస్తేనే సాధ్యమన్న ఆర్థిక మంత్రి నిర్మల**




# వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

**అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం**

**నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు**

**సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష**

**హైదరాబాద్,సెప్టెంబర్ 10 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి **మిగతా2లో...**



## అవినీతి సొమ్మును కక్కిస్తాం

**రాజకీయ కక్షసాధింపులకు తావు లేదు**

**మీడియాతో మంత్రి కోమటిరెడ్డి**



PCW తెలుగు దినపత్రిక

గురువారం 11 సెప్టెంబర్ 2025

## ఆర్మీ చేతుల్లోకి నేపాల్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్‌మాండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు– మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

## దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే'

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 10 (పీసిడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే–ఎస్ఐఆర్) చేపట్టనున్నట్లు గతంలోనే ప్రకటించిన ఎన్నికల సంఘం.. తాజాగా ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో బుధవారం కీలక సమావేశం నిర్వహించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘాల ప్రధాన అధికారులతో దేశ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మరికాసేపట్లో భేటీ కానున్నారు. బీహార్ లో ఇటీవల ఈ సర్వే చేపట్టి ఓటర్ జాబితాలో పెద్ద సంఖ్యలో అనర్హులను తొలగించిన విషయం తెలిసిందే. ఎన్నికల ముందు ఈ సర్వే చేపట్టడంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. దీనిపై అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, ఈసీ చర్య రాజ్యాంగబద్ధమేనని ధర్మాసనం సమర్థించింది.రాష్ట్రాల ఎన్నికల సంఘం అధికారులతో జరగనున్న సమావేశంలో ఈసీ సీనియర్ అధికారులు ఎస్ఐఆర్‌పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు సమాచారం. బీహార్ లో ఈ విధానాన్ని అమలు చేసిన తీరును ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి వెల్లడించనున్నారు. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. వచ్చే ఏడాది తమిళనాడు, బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివర్లోనే దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## 'ఎక్సర్‌సైజ్ జాపడ్' భారత్-రష్యా సైనిక విన్యాసాలు

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయంగా అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవుతున్నప్పటికీ, భారత్ తన చిరకాల మిత్రుడు రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. రష్యా నుంచి ఈరోజు 'ఎక్సర్‌సైజ్ జాపడ్' పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను ప్రారంభించాయి.

రష్యాలోని నిజ్నీ నగరంలో ఉన్న ములినో ట్రైనింగ్ గ్రౌండ్‌లో ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ 10 నుంచి 16వ తేదీ వరకు వారం రోజుల పాటు ఈ కసరత్తు కొనసాగుతుంది. ఇందుకోసం 65 మంది సభ్యులతో కూడిన భారత సైనిక బృందం ఇప్పటికే రష్యా చేరుకుంది. ఉగ్రవాద నిరోధక చర్యలు, సంప్రదాయ యుద్ధ రీతుల్లో ఆధునిక వ్యూహాలను పరస్పరం పంచుకోవడం ఈ విన్యాసాల ముఖ్య ఉద్దేశమని భారత రక్షణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కసరత్తు వల్ల ఇరు దేశాల మధ్య రక్షణ సంబంధాలు మరింత బలపడటంతో పాటు, పరస్పర విశ్వాసం, సహకారం మెరుగుపడతాయని పేర్కొంది.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర అసహనంతో ఉన్నారు. ఈ కారణంగానే భారత్‌పై ఆయన 50 శాతం సుంకాలను విధించారు. ఇటీవల జరిగిన ఎస్‌సీఓ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యేకంగా సమావేశం కావడం ట్రంప్ ఆగ్రహాన్ని మరింత పెంచింది. ఈ క్రమంలో భారత్‌పై 100 శాతం సుంకాలు విధించాలని ఐరోపా దేశాలపై కూడా ఆయన ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.అయితే, ఈ అంతర్జాతీయ ఒత్తిళ్లను పట్టించుకోని భారత్, తన జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోంది. రష్యాతో మైత్రిని కొనసాగించాలనే తన నిబద్ధతను చాటుతూ తాజా సైనిక విన్యాసాలను చేపట్టినట్లు స్పష్టమవుతోంది.

## రక్షణ శాఖ భూములివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్–కరీంనగర్–రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా



తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు–, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు– సమాచారం.లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ–' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు–, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

## జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ రానట్టే

### భారీ ఆదాయం కోల్పోవడమే ప్రధాన అడ్డంకి అని వెల్లడి

### స్పష్టం చేసిన కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ సంజయ్ అగర్వాల్

### రాష్ట్రాలు అంగీకరిస్తేనే సాధ్యమన్న ఆర్థిక మంత్రి నిర్మల

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 10 (పీసిడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న పెట్రోల్, డీజిల్‌లను వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) పరిధిలోకి తీసుకురావడంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఆదాయపరమైన చిక్కులను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతానికి ఈ రెండు ఇంధన ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం సాధ్యం కాదని కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) ఛైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ స్పష్టం చేశారు.ప్రస్తుతం పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం, రాష్ట్ర ప్రభుత్వాలు విలువ ఆధారిత పన్ను (వ్యాట్) విధిస్తున్నాయి. ఈ రెండు పన్నుల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారీ స్థాయిలో ఆదాయం సమకూరుతోందని సంజయ్ అగర్వాల్ వివరించారు. ఈ నేపథ్యంలో, రాబడిని కోల్పోయే ప్రమాదం ఉన్నందున ఇప్పట్లో ఈ నిర్ణయం తీసుకోవడం కష్టమని ఆయన అభిప్రాయపడ్డారు.గత వారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఇదే విషయంపై స్పందించారు. చట్టపరంగా ఇంధనాలను జీఎస్టీ పరిధిలోకి తెచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని, అయితే తుది నిర్ణయం రాష్ట్రాల చేతుల్లోనే ఉందని ఆమె తెలిపారు. "రాష్ట్రాలు అంగీకరించి, జీఎస్టీ కౌన్సిల్‌లో పన్ను రేటుపై ఏకాభిప్రాయానికి వస్తే, దానిని చట్టంలో చేర్చడం జరుగుతుంది" అని ఆమె పేర్కొన్నారు.2017 జూలైలో జీఎస్టీని అమలు చేసినప్పటి నుంచి పెట్రోల్, డీజిల్, ఆల్కహాల్ వంటి ఉత్పత్తులను దాని పరిధి నుంచి మినహాయించారు. అనేక రాష్ట్రాలకు వాటి మొత్తం పన్ను రాబడిలో 25 నుంచి 30 శాతానికి పైగా ఆదాయం పెట్రో ఉత్పత్తులపై విధించే వ్యాట్ ద్వారానే వస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రాలు తమ కీలక ఆదాయ వనరును వదులుకోవడానికి సుముఖంగా లేకపోవడమే ఈ విషయంలో ప్రధాన అడ్డంకిగా మారింది.

## జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర



(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అందరూ కలిసికట్టు–గా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు– ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు– వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

## వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు–, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు– పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్బి ,విద్యుత్ తదతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్ ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ– తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థికశాఖ అధికారులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

## రాజీనామా ప్రసక్తే లేదు..

### ఏం చేసుకుంటారో చేసుకోండి:

### రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 10 (పీసిడబ్ల్యూ న్యూస్):**గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎమ్మెల్యే పదవికి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీనామా చేయబోనని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరేమి చేసుకుంటారో చేసుకోండంటూ తీవ్రంగా స్పందించారు. తన రాజకీయ వైఖరిపై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.తనను వరుసగా మూడుసార్లు గోషామహల్ నియోజకవర్గ ప్రజలే గెలిపించారని అన్నారు. రాష్ట్రస్థాయి బీజేపీ తనకు ఏ విధమైన మద్దతు ఇవ్వలేదని విమర్శించారు. ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా ఇచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు. తాను చెప్పిన మాటల్లో ఏమైనా తప్పు ఉందా అంటే బీజేపీ కార్యకర్తలను అడిగి తెలుసుకోవచ్చునని అన్నారు.కొంతమంది పార్టీ పెద్దలకు భయపడి ఏమీ అనలేకపోతుండవచ్చునని రాజాసింగ్ అన్నారు. వారికి పదవి భయం ఉండవచ్చునని, కానీ తనకు ఎలాంటి పదవి ఆశ లేదని స్పష్టం చేశారు. తాను చేసే ప్రతి వ్యాఖ్య కార్య కర్తలకు మద్దతుగా ఉంటుందని అన్నారు.తన వైఖరి భిన్నంగా ఉంటుందని రాజాసింగ్ స్పష్టం చేశారు. పార్టీ పెద్దలు ఎప్పుడు తప్పు చేసినా, తాను కచ్చితంగా ఎదురు తిరిగి ప్రశ్నిస్తానని ఆయన వెల్లడించారు. పార్టీ ప్రయోజనాల కంటే ప్రజల శ్రేయస్సే తనకు ముఖ్యమని, అందుకోసం ఎవరితోనైనా పోరాడ తానని ఆయన పేర్కొన్నారు.తనకు ఢిల్లీ పెద్దలు తరుచూ ఫోన్ చేసి మాట్లాడుతారని, తనకు అధిష్ఠానం పెద్దల ఆశీర్వాదం ఉందని ఆయన అన్నారు. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతానని వ్యాఖ్యానించారు. తాను ఎప్పటికీ బీజేపీ నేతనేనని, కానీ సెక్యులర్ వాదిని మాత్రం కానని స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో చేరేది లేదని తేల్చి చెప్పారు.

## అవినీతి సొమ్మును కక్కిస్తాం

### రాజకీయ కక్షసాధింపులకు తావు లేదు

### మీడియాతో మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ,సెప్టెంబర్ 10 (పీసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ– కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. అవినీతి సొమ్మను రాబడతామని అన్నారు. బిఆర్ఎస్ నేతలు అవినీతిలో రాజ్యమేలారని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేసింని ఆరో పించారు. రాజ కీయ



కక్ష సాధింపు చర్యలకు తాము పాల్ప డమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ– రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ – 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు– ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకుల సమావేశం

**భూపాలపల్లి సెప్టెంబర్ 10 (పీసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్ యాదవ్ అధ్యక్షతన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య హాజరై సంస్థ బలోపేతంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మొగుళ్ల భద్రయ్య మాట్లాడుతూ – "ప్రతి పౌరుడు భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకొని అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి. కులమతాలకు అతీతంగా పరిపాలన సాగి, సామాన్యులకు న్యాయం జరిగేలా కామన్ విద్యా విధానం తీసుకురావాలి. దేశ సంపదను దుర్వినియోగం చేసే అవినీతి, అక్రమార్కులను కఠినంగా శిక్షించే చట్టాలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు కావాలి. సమాజంలో అవినీతి దోషులను బహిర్గతం చేసే బాధ్యతను జాతీయ మానవ హక్కుల




కమిటీ తీసుకుంటుంది" అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య మాట్లాడుతూ "ప్రతి వ్యక్తి తనలోని శక్తులను వెలికి తీసుకుని నాయకత్వాన్ని పెంపొందించుకోవాలి. సమాజానికి మేలు చేసే దిశగా పనిచేయాలి" అని సూచించారు. అనంతరం జిల్లా కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించి కొత్త నియామకాలను ప్రకటించారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా దుంద్ర కుమార్ యాదవ్‌జిల్లా అధ్యక్షుడు తాటికంటి రవికుమార్‌జిల్లా ఉపాధ్యక్షులు: సంగెం రాజేందర్, నాంపల్లి వీరేశంజిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల మహేందర్‌సంయుక్త కార్యదర్శులు: మేరుగు సురేష్ గౌడ్, శిల్పాక నరేష్‌ప్రచార కార్యదర్శిబూర ముక్తేశ్వర్‌అధికార ప్రతినిధి జోగుల



సంపత్‌భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు ఇప్పకాయల రాధాకృష్ణమొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు బొల్లెపల్లి రాజ్‌కుమార్‌గణపురం మండల అధ్యక్షుడు జగన్‌కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు మాట్లాడుతూ –"రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య గారు, రాష్ట్ర నాయకులు మాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు. రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు కష్టపడి పని చేస్తాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, హైకోర్టు న్యాయవాది మంత్రి రాకేష్, స్టేట్ సోషల్ మీడియా టీం సభ్యులు అమృత అశోక్, టేకుమట్ల మండల అధ్యక్షుడు శాస్త్రాల కిరణ్, తెలంగాణ ఉద్యమకాల సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టయ్య, చారి తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం: నాగజ్యోతి



**ములుగు సెప్టెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు మండలంలోని మాధవరావుపల్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుడు మైదం మహేష్ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి గారు పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి విరాళాలుగా సేకరించిన రూ. 1,01,116/- నగదు, క్వింటన్నర బియ్యం మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ, "సఫాయి కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు ఇవ్వని కారణంగా మైదం మహేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగింది. దీనికి మంత్రి సీతక్క బాధ్యత వహించాలి" అని మండిపడ్డారు. మహేష్ మరణంపై తప్పుడు కథనాలు సృష్టించి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం దారుణమని ఆమె విమర్శించారు. "ఆదుకోవాల్సిన సర్కార్ బాధిత కుటుంబంపై దుష్ప్రచారం చేయడం దుర్మార్గం. ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం ఎంతమాత్రం సరికాదు" అని బడే నాగజ్యోతి గారు అన్నారు. మహేష్ కుటుంబానికి అండగా నిలబడటమే తమ ధ్యేయమని,



భిక్షాటన ద్వారా వచ్చిన నిధులను అందించామన్నారు. "భిక్షాటన మా ఉద్దేశం కాదు.. ప్రభుత్వానికి కనువిప్పు కలగాలనే. మైదం మహేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది" అని బడే నాగజ్యోతి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయరామ్ నాయక్, గొర్రె సమ్మయ్య, గండి కుమార్, గడ్డం భద్రయ్య, జన్నారపు శ్రీనివాస్, ఉయ్యాల భద్రయ్య, దూడబోయిన శ్రీనివాస్, గజ్జి నగేష్, ఇరుప విజయ, కొమురం సిద్ధు, కోడపాక మహేందర్, ఆరెపల్లి కిషన్, ఎండి నాజర్ ఖాన్‌లు పాల్గొన్నారు.

# భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి







**భద్రకాళి దేవాలయం మాఢ వీధుల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**హన్మకొండ సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యు న్యూస్):** భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారుల ను ఆదేశించారు. బుధవారం వరంగల్ లోని భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనుల పురోగతిని కుడా, దేవాదాయ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి గురించి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కాగా అంతకుముందు భద్రకాళి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ముందు, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భద్రకాళి మాఢ వీధుల నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని సూచించారు. వచ్చేనెల దసరా నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి దర్శన నిమిత్తం వస్తుంటారు కాబట్టి అందుకు తగిన ఏర్పాట్లను చేయాలన్నారు. అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఆలయం ముందు, పార్కింగ్ స్థలాల్లో ఉన్న షాపులను పక్కకు మార్చాలని అన్నారు. ఆలయ పరిసరాలు పరి శుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, అదే విధంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, భద్రకాళి దేవాలయ ఈవో రామల సునీత, ఏసీపీ సత్యనారాయణ, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, భద్రకాళి దేవాలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, భద్రకాళి ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రవణ్ కుమార్ రెడ్డి, వీరన్న, పూర్ణ చందర్, స్రవంతి, సతీష్, తదితరులు పాల్గొన్నారు. హనుమకొండ లోని వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద రానున్న బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ స్థల పరిశీలన చేశారు. ఏర్పాట్ల సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# జ్యోతిబా ఫూలే కూడలి సుందరీకరణకు శంఖుస్థాపన...

**- సుడా నిధులు 15 లక్షలతో పనులు ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్,సెప్టెంబర్(పీసీడబ్ల్యూ న్యూస్):** శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ప్రవేశం ముందు గల జ్యోతిబా ఫూలే కూడలి సుందరీకరణకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,సుడా వైస్ చైర్మన్,మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పదిహేను లక్షలు సుడా నిధులతో సుందరీకరణ పనులు ఈ రోజు ప్రారంభించామని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీధర్ బాబు మంత్రిగా పూలే విగ్రహం ఏర్పాటుకు మంజూరు ఇచ్చారని విగ్రహం చుట్టూ సుందరీకరణ చేసి గౌరవించుకోవాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. కూడలి సుందరీకరణకు స్థానిక నాయకులు పూలే అభిమానులు



ఎప్పటినుండో అడుగుచున్నారని అంతేకాకుండా శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ద్వారం ముందు ఉందని అందుకే ఇచ్చిన హామీ మేరకు సుడా నిధులతో సుందరీకరణ పనులు



చేపట్టామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు ఎండి చాంద్, మల్లికార్జున్, వరాల నర్సింగం అస్థాపురం తిరుమల, ఊరడి లత, సుతారి లచ్చన్న, నాగి అశోక్, స్వప్న, శ్రీధర్ రెడ్డి, కిరణ్ రెడ్డి, పెరుక రాజేందర్, వెంకన్న, బూర్గుపల్లి రవీందర్, పిట్టల నర్సయ్య, పిఎల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మంత్రి సీతక్క







**ములుగు సెప్టెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు మున్సిపాలిటీ శానిటేషన్ వర్కర్ మైదం మహేష్ ఆత్మహత్యపై మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క స్పందించారు. ఈ నెల 3న పురుగుల మందు తాగి మృతిచెందిన మహేష్ కుటుంబాన్ని మంత్రి సీతక్క స్వయంగా పరామర్శించారు. వారి ముగ్గురు పిల్లల భవిష్యత్తు కోసం ఒక్కొక్కరికి రూ. 4 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు చేసి మొత్తం రూ. 12 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,"మహేష్ మృతికి కారణమైన వారిపై ఇప్పటికే ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కానీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ ఫోటో పెట్టుకొని జోలలు పట్టి డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటు. శవ రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా బీఆర్ఎస్ నిలిచింది. ప్రజల కోసం కాదు, ఓట్ల కోసం, నోట్ల కోసం చేసే ఈ చిల్లర రాజకీయాలు వెంటనే ఆపాలి" అని ధ్వజమెత్తారు. మంత్రి సీతక్క హామీ ఇస్తూ, "మహేష్ కుటుంబానికి న్యాయం జరుగుతుంది. మృతుని కుటుంబాన్ని ఆదుకోవడం మా నైతిక బాధ్యత" అని తెలిపారు. ఇదే కార్యక్రమంలో, ఇటీవల ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన దూడపాక మహేందర్ మృతికి నివాళులర్పించిన మంత్రి, ఆయన కుటుంబానికి కూడా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ములుగు మున్సిపాలిటీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు మైనార్టీ గర్ల్స్ పాఠశాలలో మాక్ ఎలక్షన్స్










**ములుగు సెప్టెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు మైనార్టీ గర్ల్స్-1 పాఠశాలలో విద్యార్థులకు ప్రజాస్వామ్యంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఎన్నికల ద్వారా మెస్ లీడర్స్, సీక్ లీడర్స్, డార్మిటరీ లీడర్స్, స్పోర్ట్స్ ,డిసిప్లిన్ లీడర్స్ ను ఎంపిక చేశారు. ఓటు హక్కు వినియోగం, ప్రచారం, పోలింగ్ ప్రక్రియలను ప్రత్యక్షంగా అనుభవించి ప్రజాస్వామ్య విలువలను అర్థం చేసుకున్నారు. ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడుతూ, "విద్యార్థులు చిన్నప్పటినుంచి ఎన్నికల ప్రక్రియ గురించి తెలుసుకోవడం, బాధ్యతాయుత పౌరులుగా ఎదగడంలో సహకరిస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు త్వరగా మొదలు పెట్టాలి

**● హసన్ పర్తి టిటిడిసిలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**హన్మకొండ సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యు న్యూస్):** ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను త్వరగా మొదలు పెట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారుల ను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కార్యాలయ సమీపంలోని టీటీడీసీ ప్రాంగణంలో రూ. 5 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులు మొదలు పెట్టిన ఇందిరా మహిళా శక్తి భవనం పురోగతిని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల పురోగతి గురించి పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మారామ్ కలెక్టర్ కు వివరించారు. అక్కడ ఎలాంటి ఇబ్బందులు, నిర్మాణ పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారు అనే వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో మట్టి పనులను పూర్తి చేసి పునాది పనులను ప్రారంభిస్తామని ఈ ఈ ఆత్మారామ్ కలెక్టర్ కు వివరించారు. భవన నిర్మాణ ప్లానింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు వేగవంతంగా జరగాలని అన్నారు. సకాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ మేన శ్రీను, పంచాయతీ రాజ్ డిఇ శ్రీనివాసరావు, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గుండాటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం





**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గుండాటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా నగర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది, అదేవిధంగా ఆయనే ఇంకా ఉన్నత పదవులు పొందాలని నిండు నూరేళ్లు ఐశ్వర్యాలతో ఉండాలని దేవునితో ప్రార్థిస్తూ ఎల్లప్పుడూ ఇలాగే మా మధ్యలోను జన్మదిన వేడుకలు జరుపుకోవాలని దేవుని ప్రార్థిస్తూ మరొకసారి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని అన్నారు,ఈ కార్యక్రమంలో మెహరాజ్, అబ్దుల్ బారి, బషీర్, అష్రాఫ్ షబానా మహమ్మద్, మొహమ్మద్ షబ్బీర్, మొహమ్మద్ నదీమ్, మసోమ్ ఖాన్, కిరణ్ రెడ్డి, ఖలీల్, అనిల్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ గురు పురస్కారాలు



**గంగాధర, సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గం గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద విద్యాలయంలో విద్యను బోధిస్తున్న 15 మంది ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఉత్తమ గురు పురస్కారాలు జీ ఎస్పీ - ఇండియా గురూస్,స్టూడెంట్స్,పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు శ్రీ గంగారపు మల్లేశం,రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చిలుక సుమన్,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ తోకల బాలకృష్ణ,రాష్ట్ర కార్యదర్శి దాసరపు సంధ్య గార్ల చేతుల మీదిగా ఉత్తమ గురు పురస్కారాలు పొందారని వివేకానంద విద్యాలయం అధినేత పుర్రెం లక్ష్మా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధినేత పుర్రెం లక్ష్మా రెడ్డి,డైరెక్టర్ గుడి అనంతరెడ్డి,హెడ్ మాస్టర్ ఎన్.నర్సింగరావు ,హెడ్ మిస్ట్రీస్ ఉషా రాణి,జీ ఎస్పీ ఇండియా ఫౌండర్ ,నేషనల్ ప్రెసిడెంట్ శ్రీ గంగారపు మల్లేశం మరియు వారి బృందం,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లారీ ఓనర్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి ఖమ్రుద్దీన్ జన్మదిన వేడుకలు..





**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 10(పిసి డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణ లారీ ఓనర్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి ఖమ్రుద్దీన్ జన్మదిన వేడుకలు లారీ అసోసియేషన్ యందు బ్రహ్మాండంగా జరుపుకోవడం జరిగింది, వారు ఆయుష్ ఆరోగ్యాలతో పాటు నిండు నూరేళ్లు భగవంతుని దయతో మా యొక్క ప్రార్థనలతో ఇంకా ఇలాంటి ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ యొక్క అల్లాహుతాలతో మా యొక్క ప్రార్థనలు తెలుపడం జరిగిందని తెలిపారు.

# సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయండి...






**● తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోడీ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించండి.. ● ఎమ్మెల్సీ, సేవా పక్వాడ కన్వీనర్ మల్క కొమురయ్య...**



**కరీంనగర్ జిల్లా,సెప్టెంబర్10(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి తలపెట్టిన సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అలాగే 17 సెప్టెంబర్ న తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోదీ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ , సేవా పక్వాడ కన్వీనర్ మల్క కొమురయ్య పిలుపునిచ్చారు. బుధవారం రోజున అలుగునూర్ లోని శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో సేవా పక్షం జిల్లా కార్యాశాల జరిగింది. ఇట్టి కార్యాశాల సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్కా కొమురయ్య హాజరై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశనం చేశారు. పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా సేవా పక్వాడ కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి లు ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు వివరించారు. 17న జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలో రక్తదాన శిబిరాలను నిర్వహించాలన్నారు.18న స్వచ్ఛభారత్ కార్యక్రమం, ఆత్మనిర్భర భారత్, వికసిత్ భారత్ అంశాలపై మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయిలో ప్రోగ్రాములు, చిత్రలేఖనం లాంటి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. 21న యువ మోర్చా ఆధ్వర్యంలో నమో మారథన్ ను చేపట్టి, యువత విద్యార్థులను ఈ ప్రోగ్రాంలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. 25న దీన్ దయాళ్ జి కి నివాళులు అర్పించడం, బూత్ స్థాయిలో మొక్కలు నాటడం, జిల్లా స్థాయిలో మేధావులతో సమావేశం,డాక్యుమెంటరీ ప్రదర్శన, ఖాదీ స్టాల్ సందర్శన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 27 న అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలలో దివ్యాంగులకు సన్మానం, ఉపకరణాలు పంపిణీ చేపట్టాలని తెలిపారు. 2న మహాత్మా గాంధీకి, లాల్ బహుదూర్ శాస్త్రి లకు నివాళులు, పుష్పాంజలి అర్పించాలని, అదే రోజున ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు చేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే బొడిగే శోబాక్క మాజి జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ మాజీ మేయర్లు సునీల్ రావు, డి శంకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల రమేష్, వాసాల రమేష్ కన్నెబొ యిన ఒదెలు, బీజేపీ జిల్లా ప్రధానకర్యదర్శి మాడ వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవరెడ్డి,సేవా పక్షం జిల్లా కో కన్వీనర్ దుర్శెట్టి సంపత్, గుర్రాల నిర్మల దేవి, జిల్లా అధికార ప్రతనిధులు బోంతల కళ్యాణ్ చంద్ర ,అలివేలు సమ్మిరెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు దండు కొమురయ్య, బిజేపీ జిల్లా పదాది కారులు, మండల పట్టణ. జోన్ .అధ్యక్షలు జెడ్పీటీసీ ప్రబరీలు సేవా పక్షం మండల కన్వీనర్లు కో కన్వీనర్ పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ: అదనపు కలెక్టర్ డి.వేణు





**పెద్దపల్లి, సెప్టెంబర్ -10 (పి సి డబ్ల్యూన్యూస్):** తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీరవనిత చాకలి ఐలమ్మ నిలుస్తుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలుగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించా లని తెలిపారు.ప్రజలు గురవుతున్న ఇబ్బందులకు వ్యతిరేకంగా, సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, బి.సి., కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళు లర్పించిన బోయినపల్లి ప్రవీణ్ రావు...



**కరీంనగర్,సెప్టెంబర్10(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ధీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు కరీంనగర్ లోని కలెక్టరేట్ రోడ్లో గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బోయినపల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ నిజాం నియంతృత్వ పాలనపై తిరుగుబాటు చేసిన యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని తెలిపారు. తెలంగాణ శక్తిని చాటి చెప్పి, మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర, వీరవనిత చాకలి ఐలమ్మకు కరీంనగర్ బిజెపి పార్లమెంట్ పక్షాన ఘన నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో, కార్పొరేటర్ నాగసముద్రం ప్రవీణ్,యువమోర్చా జిల్లా నాయకులు మునిగంటి కుమార్, పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పరపెల్లి శ్రీనివాస్, యువమోర్చ ఉపాధ్యక్షులు గుండారం సంపత్,ఇసపెల్లి మహేష్,చిక్కుల కిరణ్, కొలిపాక అరవింద్, ఆవునూరి భరత్, కొత్తకొండ వెంకటసాయి, మరియు తదితరులు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ఓదెల ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారీ సిద్ధం చేయండి



**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే**



**పెద్దపల్లి జిల్లా.ఓదెల:సెప్టెంబర్ 10: (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల ఆలయ అభివృద్ధికి నెలన్నర రోజులలో మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి, సీతారామ స్వామి ఆలయాలను స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆలయానికి సెంట్రల్ లైటింగ్ తో కూడిన రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ అభివృద్ధికి నెలన్నర రోజులలో మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు.ఆలయంలో దర్శనం, వివిధ పూజలకు సంబంధించిన టికెట్ ఆన్ లైన్ చేయాలని అన్నారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ రాబోయే రోజులలో భక్తులకు అన్ని రకాలుగా సౌలభ్యంగా ఉండే విధంగా ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు.ఆలయానికి 500 మీటర్ల పరిధి వరకు ఎటువంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ని కోరారు.దేవాలయానికి సంబంధించి రోడ్డు, అతిథి గృహం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు నెలన్నర రోజులలో మాస్టర్ ప్లాన్ తయారు చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.ఓదెల ఆలయానికి 4 లైన్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ తో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని అన్నారు. గతంలో తన హయాంలో దేవాలయానికి విద్యుత్ సరఫరా మొదలగు అభివృద్ధి పనులు చేశామని ఆయన గుర్తు చేశారు.

**భూ సమస్యల పరిష్కారానికి చర్యలు**

అనంతరం జిల్లా కలెక్టర్ ఓదెల తహసిల్దార్ కార్యాలయాన్ని, అదే ఆవరణలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండలంలో భూ భారతి చట్టం కింద నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల సకాలంలో విధులకు హాజరు కావాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్. సుప్రియ, ఆలయ ఈఓ సదయ్య, ధర్మకర్తల మండలి చైర్మన్ చీకట్ల మొండయ్య, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, తహసీల్దార్ ధీరజ్ కుమార్, ఎంపీడీవో తిరుపతి, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.





# వీరనారి చాకలి ఐలమ్మకు జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 10,(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమ కారిణి వీరవనిత చాకలి ఐలమ్మకు జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఈసీఐఎల్ చౌరస్తాలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రజక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శనిగరం అశోక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మెరుగు చంద్రమోహన్, జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు పి. మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కుమార్, కోశాధికారి కోలా సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు ఎండి. రియాజ్, గార్లపాటి శ్రీనివాస్ రావు, ఎన్. శ్రీనివాస్ రెడ్డి, కడారి శ్రీనివాస్, కార్యదర్శి ప్రశాంత్ కుమార్, సంయుక్త కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, గాడిపల్లి పరమేశ్వర్, మోహన్ రెడ్డి, సింగం రాజు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు రియేంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి

- వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్








**నర్సంపేట, సెప్టెంబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లా నర్సంపేటలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ స్కాలర్షిప్పులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామీణ ప్రాంత విద్యార్థులు కేవలం ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలు పైన ఆధారపడి విద్యను చదువుకుంటున్నారు. కానీ గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలు ఇవ్వకపోవడం వల్ల ప్రైవేట్ కళాశాల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు 2023 ఆగష్టు - సెప్టెంబర్ 2025 మార్చి నెల వరకు ప్రభుత్వం ఎదురు చేసిన బకార వేతనాల మంజూరు టోకెన్లు వచ్చి ప్రభుత్వం దగ్గర దాదాపు 800 కోట్లపై చిలుకు పెండింగ్లో ఉన్నాయని నేటికీ వాటికి మోక్షం కలగడం లేదని అన్నారు. ఇంకా మంజూరు కానీ ఉపకార వేతనాలు మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రైవేటు కళాశాలల యాజమాన్యలు విద్యార్థులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా పెండింగ్ లో ఉన్న బకాయిలను ఈ సంవత్సరం ఏప్రిల్ 2025 నుండి 2026 మార్చి సంవత్సరానికి గాను 12 నెలల్లోనే బకాయిలు విడతల వారిగా పూర్తి చేస్తామని ప్రకటించి 6 నెలలు కావస్తున్నా ఒక్క రూపాయి కూడా విడుదల చేయక పోవడం దారుణం అని అన్నారు. విద్యార్థుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెన్నూరి రవి, ఆచార్య విద్యా సంస్థల చైర్మన్, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా నాయకులు తరిగొప్పుల మల్లేష్, యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చెట్టబోయిన రఘు, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట పట్టణ యూత్ అధ్యక్షులు గోపగాని నాగరాజు, జనరల్ సెక్రటరీ చామంతుల రమేష్, చెన్నారావుపేట మండల యూత్ అధ్యక్షులు బోనగిరి శరత్, కార్యదర్శి గొర్రె వంశీ లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు, బీసీ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జమాతే ఇస్లామీ ఎక్స్ పోకు రండి...

- పోలీసు కమిషనర్‌ను ఆహ్వానించిన జమాతే ఇస్లామి నేతలు.




**కరీంనగర్,సెప్టెంబర్10(పీసీడబ్ల్యూ న్యూస్):** మహమ్మద్ ప్రవక్త జన్మదిన మాసోత్సవాల సందర్భంగా, జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఈనెల 19, 20, 21వ తేదీల్లో సర్కస్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న ఎక్స్ పో-2025కు రావాలని, జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంను, ఆయన క్యాంపు కార్యాలయంలో, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సారథ్యంలో ఆసంస్థ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈజన్మదిన మాసోత్సవాల సందర్భంగా కరీంనగర్ జిల్లాలో ఒక లక్ష మందిని కుల మతాలకతీతంగా కలిసి మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను ఆయన జీవితంలో చేసినటువంటి మంచి కార్యక్రమాలను యావత్తు సమాజానికి తెలియపరచి వారిని చైతన్యవంతులుగా చేయడమే జమాతే ఇస్లామీ హింద్ ముఖ్య ఉద్దేశమని, జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు సోహైబ్ అహ్మద్ ఖాన్ తెలిపారు. సెప్టెంబర్ 19, 20, 21వ తేదీలలో ఎక్స్ పో ఉంటుందన్నారు. ఇందులో వివిధ స్టాళ్లను ఏర్పాటు చేసి ప్రవక్త జీవిత చరిత్ర కు సంబంధించిన పుస్తకాలను, వివిధ అంశాలను అందుబాటులో ఉంచుతామన్నారు. చివరి రోజు 21న సుమారు వేలాది మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఆధ్యాత్మిక బహిరంగ సభకు జమాతే ఇస్లామీ హింద్ జాతీయ అధ్యక్షునితోపాటు, రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరూ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జమాతే ఇస్లామీ హింద్ నాయకులు మహమ్మద్ ఖైరోద్దీన్, నయిమ్, అజీజ్ మహమ్మద్,యాసిర్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

# నర్సంపేట లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులు డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు



**నర్సంపేట, సెప్టెంబర్ 10, (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గంలోని డివిజన్ లో లంబాడి జేఏసీ నూతన కమిటీ అధ్యక్షులు గా డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డాక్టర్ ఉదయ్ సింగ్ మాట్లాడుతూ. పార్టీలకు అతీతంగా రాగా దేశాలు లేకుండా మంచి మనసుతో లంబాడి జాతి బిడ్డలకు అన్యాయం జరుగుతున్న విషయాలపై ప్రసంగిస్తూ ఈ నర్సంపేట డివిజన్లో ఉండబడినటువంటి లంబాడి సోదరులందరూ మేధావులు కార్మికులు కర్షకులు ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ చేపట్టే ఉద్యమానికి మనం అందరం చేయూతనిచ్చి ఉద్యమాన్నికి బలపరచాలని అందరం కలిసికట్టుగా పిడికిలి బిగించి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాదావత్ బాలకిషన్,అజ్మీరా శంకర్ నాయక్,బానోతు లక్ష్మణ్, భూక్య వెంకన్న,తేజావత్ యాకూబ్,గుగులోత్ బాలు నాయక్,బోడ సమ్మ నాయక్,చందావత్ తిరుపతి నాయక్,బోడ మురళి, గుగులోత్ కిషన్ నాయక్, బాధవత్ రవి,భూక్యా జగన్ నాయక్,తేజావత్ వాసు,తేజవత్ రెడ్డి నాయక్,గుగులోత్ రాజు, గుగులోత్ బిక్షపతి,సుభాష్, జాటోత్ సోదరులాల్, జాటోత్ బాలు నాయక్, జాటోత్ భీమ్లా నాయక్, సంతోష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధైర్యశాలి , వీర వనిత చాకలి ఐలమ్మ...

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...





**శంకరపట్నం,సెప్టెంబర్10(వీసీడబ్ల్యూ న్యూస్):** తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధైట్కర్యశాలి, వీర వనిత చాకలి ఐలమ్మ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. శంకరపట్నం బిజెపి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచాకలి ఐలమ్మ వీరత్వం మరువలేనిదన్నారు.భూమి, భుక్తి , వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి , తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పి, ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప పోరాట యోధురాలు ఐలమ్మ అని తెలిపారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బిజెపి జిల్లా శాఖ పక్షాన ఆమెకు ఘరనివాళ్లు అర్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధనకార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అలివెల్లి సమ్మిరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు దశరాపు నరేందర్ మండల ఉపాధ్యక్షులు ఎల్కపాల్లి సంపత్ ఎస్టి మూర్ఛ మండల అధ్యక్షులు బిజీలి సారయ్య శక్తీ కేంద్ర ఇంఛార్జి రాచమల్ల శ్రీనివాస్ చుక్కల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శిగా సుంకి సందీప్ నియామకం

- 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**హైదరాబాద్ సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య బీసీల జాతిపిత అని బీసీ విద్యార్థుల భవిష్యత్తుకై ఎన్నో ఉద్యమాలు చేసి ప్రభుత్వ పథకాలను బీసీలకు అందే విధంగా అమలు చేసిన ఘనత కృష్ణయ్య కే దక్కుతుందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సుంకి సందీప్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శిగా నియమించినందుకు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు టి.ఆర్. చందర్ కు ధన్యవాదాలు తెలుపు కుంటున్నానని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల అభివృద్ధి కై పాటు పడతానని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల గెలుపు కై పాటు పడతానని, ప్రభుత్వం బీసీ కులాల అభివృద్ధి కై పథకాలను ప్రవేశపెట్టాలని బడుగు బలహీన వర్గాలు ఏకం కావాలని, బీసీ రాజ్యాధికారం కై పాటు పడతానని ఈ సందర్భంగా సుంకి సందీప్ అన్నారు.



## ఎంఈవో రంగనాథశర్మను సన్మానించిన ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్



**రామడుగు సెప్టెంబర్ 10 (పీసీడబ్ల్యు న్యూస్):** రామడుగు ఎంఈవో రంగనాథశర్మను మండలంలోని ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ బుధవారం బొకే, శాలువాతో సత్కరించారు. గోపాల్రావుపేట హెచ్‌ఎంగా, ఎంఈవోగా బాధ్యతలు నిర్వర్తించిన అంబటి వేణుకుమార్ ఆగస్టులో ఉద్యోగ విరమణ పొందగా రుద్రారం హైస్కూల్ హెచ్‌ఎం రంగనాథశర్మకు అదనపు బాధ్యతలు ఇచ్చారు. నూతన ఎంఈవోగా విధుల్లో చేరిన రంగనాథశర్మను ట్రస్మా మండల అధ్యక్షుడు, విన్నర్స్ స్కూల్ కరస్పాండెంట్ పంజాల జగన్మోహన్ గౌడ్, సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ రాజశేఖర్, బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ కిరణ్, ప్రగతి హైస్కూల్ డైరెక్టర్స్ మునీందర్, శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి



**రామడుగు, సెప్టెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో నిచాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.రజక కులస్తులు ఎడవేల్లి లచ్చయ్య నెరేళ్ల మల్లేశం. ఎడవేల్లి రాహుల్ న్యాయవాది. ఎడవేల్లి రాము లక్ష్మణ్ .సాగర్ కొత్తూరి రాజన్న పురేళ్ల శ్రీకాంత్ ఉత్తేమ్ కనకయ్య కడారి శ్రీనివాస్. కొలిపాక నవీన్. నాగరాజు పాల్గొన్నారు.

## తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి

- పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు



**నర్సంపేట, సెప్టెంబర్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించిన లిబిజెపి నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు గూడూరు సందీప్ రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్.పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి , జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్ ,సీనియర్ నాయకులు గాదగోని అనిల్ ,గోలి యుగేందర్ ,బచ్చు వెంకన్న పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్ జిల్లా నాయకులు సమ్మయ్య పోనుగోటి రవీంద్ర చారి,ముత్యాల శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్ ,కాసుల నాగేంద్రబాబు, వరంగటీ రాజ్ కుమార్ , బిజెపి పట్టణ కార్యదర్శి చేను నరేష్ కోశాధికారి తవటం నిశాంత్ యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు

## బాలుడి వైద్యం కోసం సాయం అందించిన పోలీసులు



**హన్మకొండ సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యు న్యూస్):**

హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరి ప్రాంతానికి చెందిన రాజేష్ - మమత దంపతుల కుమారుడు రిత్విక్‌కు డెంగ్యూ జ్వరం రావడంతో నిరుపేదలైన వీరు చికిత్స చెల్లించేందుకు ఆర్థిక స్తోమత లేదని సామాజిక మాధ్యమాలలో ప్రచారం కావడంతో స్పందించిన వరంగల్ ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగం పోలీస్ సిబ్బంది 28,416/- రూ.ల ఆర్థిక సాయాన్ని బాలుడి తల్లిదండ్రులకు అందించి పోలీసులు మనసున్న మారాజులని మరోసారి నిరూపించారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో
# కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం...!

**• పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్**




**కురవి సెప్టెంబర్ 10(పి.సి.డబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది వేల ఐదువందల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలుగా ఉన్నాయని, పట్టించుకోవాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి మొద్దు నిద్రలో ఉన్నాడని అగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఇదేనా అని ప్రశ్నించారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన రియంబర్స్మెంట్ పథకాన్ని నేడు అదే కాంగ్రెస్ ఆ ప్రభుత్వం నీరుగార్చే విధానాలకు పాల్పడడం – సిగ్గుచేటని ఆరోపించారు. ప్రభుత్వ అసమర్ధత వల్ల వందలాది మంది పేద విద్యార్థులు ఎంసెట్ లో వివిధ – ఇంజనీరింగ్ కళాశాలలలో సీట్లు సాధించి పెండింగ్ – స్కాలర్షిప్ సమస్య కారణంగా సకాలంలో ఆ ఇంజనీరింగ్ కళాశాలలలో తమ సర్టిఫికెట్లు సబ్మిట్ చేయకపోవడం వల్ల వారి సీట్లను కోల్పోయారని అవేదన వ్యక్తం చేశారు. మరోవైపు బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం మీద ఆధారపడి రాష్ట్రంలో వివిధ ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు రావాల్సిన డబ్బులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులపై అదనపు భారం పడుతుందని తక్షణమే బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అందాల పోటీలకు కోట్లాది రూపాయలను దుబారాగా ఖర్చుపెట్టిన 'ప్రభుత్వానికి పేద విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడానికి డబ్బులు లేవా అని అగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నవీన్ , సిద్దు, ప్రకాష్, మహేందర్, అఖిల్ పాల్గొన్నారు.

## నేటి యువత ఐలమ్మ ధైర్య సాహసాలను ఆదర్శంగా తీసుకోవాలి: అంబటి బాపిరాజు



**ఉప్పల్ సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** భూమి కోసం భూస్వాములు జమిందార్లతో వీరోచిత పోరాటం చేసిన తెలంగాణ వీరవనిత సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు అంబటి బాపిరాజు మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం చాకలి ఐలమ్మ తన జీవితాన్ని త్యాగం చేశారని ఆమె పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని, నేటి యువత చాకలి ఐలమ్మ ధైర్య సాహసలను ఆదర్శంగా తీసుకోవాలని చాకలి ఐలమ్మ 40 వర్ధంతి సందర్భంగా అంబటి బాపిరాజు అన్నారు. తెలంగాణ పోరాటానికి ఐలమ్మ జీవితమే ఒక నిదర్శనమని, చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు ప్రమీల, జిల్లా మహిళా సంఘం కార్యదర్శి లక్ష్మి, మహిళా సమైక్య కార్యదర్శి మాధవి, జిల్లా బీసీ సంఘం ప్రచార కార్యదర్శి మహాలక్ష్మి, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు జ్యోతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అన్వర్, సహాయ కార్యదర్శి నాగరాజు, మండల కౌన్సిల్ సభ్యులు ఇస్తారి, బీసీ సంఘం నాయకులు ఐలయ్య, సోమరాజు, వెంకన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో
# ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ....

**ముఖ్య అతిథిగా డిఇఓ దక్షిణామూర్తి**





**కురవి సెప్టెంబర్ 10(పి.సి.డబ్ల్యూ న్యూస్):** తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఒడ్డెటి భాగ్యమ్మ జ్ఞాపకార్ధము వారి భర్త రిటైర్ ఫిజికల్ డైరెక్టర్ ఒడ్డెటి వెంకటయ్య కుమార్తె ఒడ్డెటీ ఝాన్సీ , అల్లుడు బిక్షపతి చేతుల మీదగా కురవి మండల ప్రాథమిక పాఠశాల నందు ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ 110 మంది విద్యార్థుల కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి హాజరైనారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషం,మనమే కాకుండా మనతో పాటు మన వారిని అందరూ పైకి తీసుకురావాలని కోరారు. సభాధ్యక్షులు ఉప్పలయ్య మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు. స్ఫూర్తి ఎడ్యుకేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ దాతలు ఒడ్డేటి వెంకటయ్య,ఝాన్సీ, బిక్షపతి సహాయాన్ని కొనియాడుతూ, విద్యార్థుల తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద నిరుపేద విద్యార్థులకు సహకారం అందుంచుటకు సంస్థ పని చేస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు బుధవారము, శనివారము వేసుకునే విధంగా ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రవేట్ పాఠశాల దీటుగా ఉండాలనె ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలొ చదివే విద్యార్థులు ఉండే విధంగా ఏకరూప టీ షర్ట్స్ లు అందివ్వడం జరగింది అని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, కురవి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ సీరోల్ మండల విద్యాశాఖ అధికారి లచ్చిరామ్ ఫైనాన్స్ అండ్ ఆడిట్ ఆఫీసర్ బి.శంకర్ స్ఫూర్తి ఎడ్యుకేషన్ ప్రధానకార్యదర్శి మేకల కృష్ణయ్య, వెంకటరాజు, లక్ష్మి దేవి, రంగనయకి పాఠశాల ఉపాధ్యాయలు,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేద్దాం

**తొర్రూరులో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి**

**ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్.**



**నర్సంపేట సెప్టెంబర్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రలో ఒక మహత్తర ఘట్టమని, నాటి పోరాట స్మృతులను నెమరు వేసుకుంటూ నేటి పోరాట మార్గాలను నిర్మాణం చేసుకోవడానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా జయప్రదం చేయాలని డివిజన్లోని కమ్యూనిస్టు పార్టీ శ్రేణులకు ఎం సిపిఐ (యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు అధ్యక్షతన " తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం – ఓంకార్ పాత్ర" అనే అంశంపై జరిగే రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి హాజరై మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధ అనంతరం తెలంగాణ ప్రత్యేక రాజ్యంలో నాటి నైజాం రజాకార్ల, దేశముఖ్ ల ఆగడాలకు వ్యతిరేకంగా జరిగిన వీరోచిత గెరిల్లా పోరాటంలో దొడ్డి కొమురయ్య తొలి అమరుడు కాగా, సుమారుగా 4 వేల పోరాట యోధులు అమరులయ్యారని ఫలితంగా తెలంగాణలో 3వేల గ్రామాలు నైజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొంది, కమ్యూనిస్టు పాలనలోకి వచ్చాయని,ఇది గమనించిన భారత ప్రభుత్వం మరియు నైజాం ప్రభువు ఏకమై కమ్యూనిస్టులపై ఉమ్మడి యుద్ధాన్ని కొనసాగించిన ఫలితంగా అమరజీవి మద్దికేయాల ఓంకార్ అజ్ఞాతంలోకి వెళ్లి రహస్య జీవితం గడిపారని అన్నారు. 1952లో సాయుధ పోరాటం చివరి దశకు చేరుకొని, అంతిమంగా తెలంగాణ కమ్యూనిస్టులు కైవాసం చేసుకుంటారని, నిజాం రాజు భారత దేశంలో విలీనం చేయడం జరిగిందని అన్నారు. ఈ సాయుధ పోరాటంలో అమరజీవి అసెంబ్లీ టైగర్ మద్ది కాయల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వర్లు, ఆరుట్ల కమలాదేవి, షేక్ బందగి తదితరుల పోరాటం చరిత్రలో చిరస్మరణీయంగా ఉంటుందని అన్నారు. నాటి పోరాట స్మృతుల యాదిలో సాయుధ పోరాట వారోత్సవాలలో మరియు సెప్టెంబర్ 12న తొర్రూరులో జరిగే రాష్ట్ర సదస్సులో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాపురావు, డివిజన్ సభ్యులు బత్తిని కుమారస్వామి, బుడిమె సురేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా (పంపిణీ) పై సమీక్షా సమావేశం



**జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 10 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యూ కె. అనిల్ కుమార్, వ్యవసాయ, సహకార, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తాహసిల్దార్లతో ఇప్పటివరకు జరిగిన, రేపటి నుండి జరగబోయే యూరియా సరఫరా (పంపిణీ) పై తీసుకుంటున్న చర్యలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడుతున్న వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ కోసం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇప్పటివరకు 25, వేల 800 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసామని, రేపు, రానున్న రోజుల్లో వచ్చే యూరియా సమాచారం క్షేత్రస్థాయిలో ముందస్తు గా రైతులకు అందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ప్రతి కేంద్రంలో రైతులకు కావాల్సిన త్రాగునీరు, టెంట్లు సౌకర్యాలు కల్పించాలని,అదనపు యూరియా కొనుగోలు కేంద్రాల కోసం సంబంధిత అధికారులతో కలిసి ప్రతిపాదనలు సమర్పించాలని, పూర్తిస్థాయిలో సిబ్బంది ఉదయమే కేంద్రాలకు వెళ్లి వచ్చిన యూరియాను వేగంగా పారదర్శకంగా ఆన్లైన్, మిషన్ ద్వారా నమోదు చేసి అమ్మకాలు కొనసాగించాలని, ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత వారి పై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు స్వచ్ఛభారత్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఏవో విజయనిర్మల, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ సహకార , తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## వీర నారీ చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

**న్యూ శాయంపేట కూడలిలో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద తదితరులు**



**హన్మకొండ సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ వీరనారీ చాకలి (చిట్యాల) ఐలమ్మ వర్ధంతిని హనుమకొండ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా ఘనంగా నివాళులు అర్పించారు. హనుమకొండ న్యూశాయం పేట కూడలి సమీపంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఇతర అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పాల్గొని పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాచిదేవ ట్రస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్ర పటానికి ఎమ్మెల్యే, కలెక్టర్లు, అధికారులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు, బస్వరాజ్ కుమార్, చీకటి శారద ఆనంద్, మాచిదేవ ట్రస్ట్ మధు చందర్, వరంగల్ ఉమ్మడి జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి చిట్యాల భిక్షపతి, కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆపన్నులకు అభయస్తంగా సీఎంఆర్ఎఫ్...

**• మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**మానకొండూర్,సెప్టెంబర్10(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మానకొండూర్ మండల పరిషత్ సమావేశమందిరంలో మండలానికి చెందిన 100 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వంద మందికి 19వ విడతలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 33.31 లక్షల రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో అందజేస్తున్నట్టు చెప్పారు. మానకొండూర్ మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, రామిడి తిరుపతి, తాళ్లపల్లి నరేశ్, మడుపు ప్రేమ్ కుమార్, కోండ్ర సురేష్, ఇర్ఫాన్, కనకం అశోక్, వాల అంజుత్ రావు, గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య, కానిగంటి మల్లికార్జున్, కనకం కుమార్, మాతంగి సహదేవ్, ఎన్ బాపురావు, ఏగోళం శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



# కెసిఆర్ కుటుంబంపై తీవ్రంగా మండిపడ్డ

# కాంగ్రెస్ నేత గజ్జల కాంతం

● కాళేశ్వరం అవినీతి కేసులో కేంద్ర ప్రభుత్వం సిబిఐ విచారణ జరిపి కేసీఆర్ ను తీహార్ జైలుకు పంపాలి ● కాళేశ్వరం ప్రాజెక్టులో 1,50,000 కోట్ల నిర్మాణ వ్యయం పేరుతో లక్ష 15 వేల కోట్లు కేసీఆర్ దోచుకున్నారు ● ప్రాజెక్టు నిర్మాణం కోసం రక్తం ద్వారా పోసానని కర్త కర్మ ఇంజనీరు అంతా నేనేనని కేసీఆర్ నాడు చెప్పారు, కాళేశ్వరంలో నాడు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావు అవినీతికు పాల్పడ్డారని నేడు కవిత చెబుతున్నారు ● నిజాం కాలం నాటి పాత సచివాలయం తవ్వకాలలో బయటపడ్డ వజ్రాల పంపకంలో న్యాయం జరగలేదని ప్రశ్నించినందుకే కవితపై ద్వేషం పెంచుకున్న కేటీఆర్ ● టిపిసిసి ప్రధాన కార్యదర్శి, సీనియర్ కాంగ్రెస్ నేత, గజ్జల కాంతం




**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 10(పిసి డబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నారు,రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయి అని యువకులు ఉద్యమాలు చేశారు,ఉద్యోగ సంఘాలు తమ ఉపాధిని త్యాగం చేసి పోరాటం చేశారు,4కోట్ల ప్రజలు ఉద్యమం చేస్తే శ్రీకాంత్ చారి ఇలాంటి ఎంతోమంది నిరుద్యోగ యువత బలిదానం చేసుకుంటే చలించి పోయిన సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు,కెసిఆర్ సీఎం అయిన తరువాత వాళ్ళ ఇంట్లో 4 ఉద్యోగాలు వచ్చాయి,కేటీఆర్, హరీష్ రావు మంత్రులు అయ్యారు, సంతోష్ రావు ఎంపీ అయ్యారు ఎంత, కవిత ఎమ్మెల్సీ అయ్యింది,విద్యార్థులకు ఉద్యోగాలు రాలేదు, ఈ నలుగురి ఉద్యోగాల తరువాత తెలంగాణ 8లక్షల కోట్ల అప్పుల పాలు అయ్యింది.కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కోటి 40 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయని కేసీఆర్ చెప్పినారు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి రక్తం దార పోసి కర్త,కర్మ, ఇంజనీరు అన్ని నేనే అయి కట్టినానని కేసీఆర్ చెప్పిన మాటలు గుర్తు చేస్తున్నాము,1,50,000 కోట్లు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి ఖర్చయిందని చెప్పినారు, కానీ 35 వేల కోట్లు వాస్తవ ఖర్చు అయితే లక్ష 15 వేల కోట్లు దోచుకున్నారు. ఈ వ్యవహారంపై జస్టిస్ గోష్ కమిషన్ చేసిన విచారణ అనంతరం నివేదికలో వాస్తవాలు ప్రజలకు తెలిసినాయి. జస్టిస్ గోష్ కమిషన్ నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు అందజేయడం జరిగింది. గోష్ కమిషన్ ఆనాడు ఇరిగేషన్ మంత్రిగా పనిచేసిన హరీష్ రావుని విచారిస్తే ఇందులో లక్ష 15 వేల కోట్లు అవినీతి జరిగింది, కానీ ఇందులో నాకు ఎలాంటి సంబంధం లేదు అని స్పష్టం చేశారు, దీన్ని లిఖితపూర్వకంగా రాసిచ్చారు. కాళేశ్వరం నిర్మాణం బాధ్యత మొత్తం కెసిఆర్ తీసుకున్నారని హరీష్ రావు స్పష్టం చేశారు. ఈ పూర్తి ఎపిసోడ్ ను మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిబిఐ విచారణ కోరుతూ అందజేయడం జరిగింది, ఈ నివేదిక ప్రకారం అవినీతి జరిగిందని తేలితే కేసీఆర్ ను తీహార్ జైలు కు పంపాలని దీనిపై పూర్తి విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేదికను అందజేశారు, ఇందులో ఎక్కడ కక్షపూరితంగా వ్యవహరించలేదు.ఈ విషయంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కేంద్ర రక్షణ మంత్రి అమిత్ షా, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సిబిఐ విచారణ జరిపించి కేసీఆర్ ను జైలుకు పంపాలి. కెసిఆర్ ఎంత అవినీతికి పాల్పడ్డారో కమిషన్ స్పష్టంగా వివరించింది లక్ష 15 వేల కోట్ల రూపాయలు తెలంగాణ ప్రజల కష్టార్జితం, స్వయంగా కేసీఆర్ కూతురు కవిత కాళేశ్వరం ప్రాజెక్టు లో అవినీతి జరిగింది వాస్తవమే కానీ ఆ అవినీతిని చేసింది మాత్రం నాడు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీష్ రావు మాత్రమే అని తేల్చి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఇసుక వ్యాపారం చేయడంతో పాటు ఇసుక మాఫియా నడిపించింది సంతోష్ రావు అందులో వేల కోట్లు దోచుకున్నారని కవిత చెప్పిన మాట వాస్తవం అని అందరికీ తెలుసు,హరితహారం పేరుతో సంతోష్ రావు వేలకోట్ల అవినీతికి పాల్పడ్డారని ఇటీవల కవిత బహిరంగంగా చెప్పారు.కెసిఆర్ కూతురు కవిత స్వయంగా కాళేశ్వరంలో జరిగిందని చెప్తుంటే కేటీఆర్ సిగ్గు లేకుండా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ఎలా జరిగిందో కేంద్ర, రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులకు, నిపుణులకు, ఇందులో పనిచేసిన ప్రతి ఒక్కరికి తెలుసు,కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి జరిగిన ఖర్చెంత ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇవ్వగలిగినారు.దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సాగునీటి ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్ పార్టీ జవహర్లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ, మన్మోహన్ సింగ్ వరకు కూడా ఈ దేశంలో నీటి ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే.కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి 1,50,000 కోట్ల రూపాయలు ఖర్చు చూపెడితే లక్ష 35 వేల కోట్లు అవినీతికి పాల్పడి కేసీఆర్ దోచుకున్నారు.తెలివి లేకుండా కేటీఆర్ మాట్లాడవద్దు అమెరికాలో చదివి వచ్చిన నీకు ఉన్న జ్ఞానం ఇంతేనా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం 35 వేల కోట్లు ఖర్చు అయితే లక్ష 50,000 కోట్లు మీరు దోచుకున్నారు కదా వాటి సంగతి ఏంటో తెలంగాణ ప్రజలకు చెప్పాలి ప్రాజెక్టు నిర్మాణం వల్ల జరిగిన ప్రయోజనం ఏమిటో వాస్తవాలు ప్రజలకు చెప్పాలి.జస్టిస్ గోష్ కమిషన్ నివేదిక ప్రకారం కాళేశ్వరం నిర్మాణంలో అవినీతి జరిగిందని తేలింది, అని స్వయంగా కేసీఆర్ కూతురు కవిత స్పష్టంగా చెప్పింది ఇంతా జరుగుతున్నా కేటీఆర్ సిగ్గు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నాడు,ఈ ఫార్ములా కేసులో అవినీతికి పాల్పడి అడ్డంగా దొరికిన కేటీఆర్ ఇప్పుడు దానిపై లొట్ట పీసు కేసు అంటూ పిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నాడు.ఈ ఫార్ములా కేసు లొట్ట పీసు కేసా లేక మరేదైనా అనేది త్వరలో తెలుస్తుంది విచారణ జరుగే వరకు కేటీఆర్ తొందర పడవద్దు. సిరిసిల్లలో నేరెళ్ల సంఘటన ఎలా జరిగిందో కవిత బట్టబయలు చేసింది, మీ ఇసుక మాఫియా పై ప్రశ్నించిన నేరెళ్ల బాధితులను ఏ పని చేసుకో రానివ్వకుండా దారుణంగా కొట్టి వారి జీవితాలను నాశనం చేశారని స్వయంగా కవిత చెప్పింది.కేటీఆర్ 5 కోట్ల రూపాయలతో ఐదు అంతస్తుల భవనం కట్టినారు.కెసిఆర్ కు 60 ఎకరాలలో ఫామ్ హౌస్ ఉంది అది నేడు ఆరు వందల ఎకరాలు అయింది, హరీష్ రావు వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారు,100 కోట్లతో హైదరాబాదులో విల్లాలు కొన్నారు,కవిత కు పెద్ద భవనం,ఫామ్ హౌస్ ఇవన్నీ ఎక్కడ నుండి వచ్చాయి ఇదంతా తెలంగాణ ప్రజలను దోచుకున్న సొమ్ము కాదా..?కేటీఆర్ అమెరికాలో 40 వేల కోట్లు, దుబాయిలో 25 కోట్ల పెట్టబడులు ఎలా పెట్టారని, హరీష్ రావు సింగపూర్ లో 25 వేల కోట్ల పెట్టుబడులకు డబ్బు ఎలా వచ్చిందో చెప్పాలి.కెసిఆర్ కుటుంబానికి దేశ విదేశాలలో కోట్ల రూపాయలతో వ్యాపారాలు ఎలా చేస్తున్నారు ఇంత డబ్బు ఇలా వచ్చింది అని ప్రశ్నిస్తున్నాం.కవిత ఆస్తుల పంపకాలలో గొడవలతోనే ఇదంతా బయటపడింది.కేసీఆర్ ప్రభుత్వంలో హైదరాబాదులో 30వేల ఎకరాల భూమి కబ్జాలో హరీష్ రావు సంతోష్ రావు బినామీలుగా వ్యవహరించారు, అడ్డగోలు అవినీతికి పాల్పడి సిగ్గు లేకుండా కెసిఆర్ కుటుంబ సభ్యులు తెలంగాణ ప్రజలను మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీతి నిజాయితీగా 18 గంటలు రాష్ట్ర ప్రజల కోసం ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం శ్రమిస్తున్నారు. నిధులను సమీకరించుకుంటూ పథకాలను అమలు చేస్తూ మా ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారు. అన్ని పంపకాలు పోగా కెసిఆర్ దగ్గర ఉన్న 70,000 కోట్ల రూపాయలను సమానంగా పంచాలని కవిత డిమాండ్ చేస్తుంది, అక్కడ వచ్చిన పంచాయతీతో ఈ వ్యవహారం అంతా బయటపడింది, నాడు నిజాం కాలంలో నిర్మించిన సచివాలయం పునర్నిర్మాణంలో భాగంగా జరిపిన తవ్వకాలలో పచ్చ రంగు వజ్రాలు బయటపడ్డాయి, అందుకే తవ్వకాల సమయంలో మీడియాను సచివాలయం లోపలికి అనుమతించలేదు, ఆ వజ్రాలను సమానంగా పంచాలని కవిత డిమాండ్ చేసింది.అధికారం ఆస్తులు అంతా మీకేనా అని కవిత ప్రశ్నించడంతో కేటీఆర్ కవితపై ద్వేషం పెంచుకున్నారు,కెసిఆర్ ఆయన కుటుంబం జైలుకు వెళ్ళక తప్పదు. సిబిఐ విచారణ అనంతరం దోచుకున్న ప్రతి పైసా కక్కించడానికి కేంద్రం సహకరించాలి,కెసిఆర్ తొమ్మిది ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు అయ్యింది, తెలంగాణ ప్రజలు రోడ్డున పడ్డారు, కానీ కేసీఆర్ కుటుంబం మాత్రం ఆస్తులు పంపకాలలో గొడవలు పడుతున్నారు..ఈ పత్రికా విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేత సముద్రాల అజయ్,కల్వల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ నగర్‌లో ఘనంగా ముదిరాజ్‌ల పెద్దమ్మతల్లి బోనాలు








● ఐక్యతకు నాంది, సంస్కృతికి ప్రతీక పెద్దమ్మ బోనాలు ● ముఖ్య అతిథి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

**ఖానాపురం, సెప్టెంబర్ 10, (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా,ఖానాపూర్ మండలం, అశోక్ నగర్ గ్రామంలో ముదిరాజ్ కుల పెద్ద మనుషులు మొద్దు సాంబయ్య, కుంట నరేష్, బొట్టు పెద్ద మనుషులు జినుకల సారంగం, బయ్య వెంకన్న, సొసైటీ అధ్యక్షులు యాట కుమారస్వామి ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ముదిరాజ్ ల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మెపా నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి,జిల్లా నాయకులు చెలుకలపల్లి మహేందర్ ముదిరాజ్, అశోకనగర్ కులపెద్ద మనుషుల ఆహ్వానం మేరకు మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ లు ముఖ్య అతిథలుగా హాజరయ్యారు.అనంతరం పెద్దమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని పెద్దమ్మ తల్లి దీవెనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజుల ఇలవేల్పు పెద్దమ్మ తల్లి అని, పెద్దమ్మ బోనాలు ముదిరాజుల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని, ఐక్యతకు నాంది పలుకుతాయని అన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజులు ఐక్యం కావలసిన సమయం ఆసన్నమైందని, అందుకు మెపా ద్వారా సామాజిక అవగాహన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఐక్యతతో కలిసి రావాలని,యువత ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్,నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి, జిల్లా నాయకులు చెలుకలపల్లి మహేందర్,కులపెద్ద మనుషులు మొద్దు సాంబయ్య,కుంట నరేష్, బొట్టు పెద్ద మనుషులు: జినుకల సారంగం, బయ్య వెంకన్న,సొసైటీ అధ్యక్షులు యాట కుమారస్వామి ముదిరాజ్ లతో పాటు గొర్రె రమేష్,అన్నెబోయిన రాము, జినుకల రాజు,పోలు రమేష్, దుస్స కుమార్,దుస్స పైడి,దుస్స సందీప్,పులి రవి,తోట రాజు,గడ్డం అశోక్, చెకలపల్లి యాకాంబరం, కుక్కల శ్రీకాంత్,కుంట శ్రీను,మొద్దు సతీష్,లక్క ప్రవీణ్,రెడ్డి స్వామి, రవి,సార సంబయ్య,పోలు నారాయణ,జినుకల సురేష్,జినుకల శ్రీను,జినుకల సంపత్ సభ్యులు పాల్గొన్నారు.

# పవర్ లూమ్స్‌పై మళ్లీ విజిలెన్స్ దాడులు


## స్తంభించిన వస్త్రోత్పత్తి -ఆందోళనలో నేతకార్మికులు





**గంగాధర, సెప్టెంబర్ 10 (పిసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలోని పవర్ లూన్స్ పై బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఏడి అనిత ఆధ్వర్యంలో చెన్నైకి చెందిన చేనేత జౌళి శాఖ విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. పవర్ లూన్స్ పై కలర్ చీరలు నడవద్దంటూ పాత జీవోలను పట్టుకుని వేలాడుతున్న చేనేత జౌళి శాఖ విజిలెన్స్ అధికారులు పలు సాంచలపై నడుస్తున్న కలర్ చీరలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. గ్రామానికి చెందిన మిట్టపెల్లి వెంకటేశ్ అనే నేత కార్మికుడి సాంచలపై విజిలెన్స్ అధికారులు దాడులు చేసి కేసు నమోదు చేశారు. అదేవిధంగా దూస వెంకటేశం అనే మరో కార్మికుడి పవర్ లూమ్స్ పై విజిలెన్స్ అధికారులు దాడులు చేసి చీరలను కోసేశారు. గ్రామంలోని వీధి వీధిన విజిలెన్స్ అధికారులు తిరుగుతూ సాంచలను పరిశీలిస్తూ నేతకార్మికులను బెంబేలెత్తించారు. రెక్కాడితేనే డొక్కానిండని దయనీయ స్థితిలో ఉన్న పవర్ లూమ్స్ వస్త్రోత్పత్తి వ్యాపారులు, కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం స్వశక్తి మహిళా చీరలను పవర్ లూమ్స్ కు ఆర్డర్లు కల్పించింది. దీంతో ఉపాధి కలుగుతుందని ధీమాగా ఉన్న గ్రామంలోని నేతకార్మికుల పవర్ లూమ్స్ పై ఒక్కసారిగా విజిలెన్స్ అధికారులు దాడులకు దిగడం తో పవర్ లూమ్స్ ఖారా?నాలకు తాళాలు వేసి పనులు నిలిపారు. అయిన విజిలెన్స్ అధికారులు కిటికిల్లో నుండి తొంగి చూస్తూ కలర్ చీరలు నడిపే సాంచలను గుర్తించి కేసులు పెట్టారని కార్మికులు ఆవేదన చెందారు. పనులు లేక అల్లాడుతున్న తమ కుటుంబాలపై విజిలెన్స్ అధికారులు కక్షగట్టి కేసులు పెడుతున్నారని నేతకార్మికులు ఆరోపించారు. నిన్న, మొన్నటి నుండే స్వశక్తి మహిళా చీరలను సాంచలపైకి ఎక్కిస్తూ కార్మికులు పనుల్లో నిమగ్నం కాగా, ఇదే సమయంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేపట్టడం కార్మికులను కలవరపరిచింది. ప్రభుత్వం కల్పించిన స్వశక్తి మహిళా చీరల ఆర్డర్లకు ముందు సాంచలపై పనులు లేక పలువురు వస్త్ర ఉత్పత్తి వ్యాపారులు, ఆసాములు కలరు చీరలను ఉత్పత్తి చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. దీన్ని సాకుగా తీసుకొని చేనేత జౌళిశాఖ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పవర్ లూమ్స్ పై దాడులు చేస్తూ కేసులు నమోదు చేయడం వల్ల వస్త్రోత్పత్తి వ్యాపారులు, ఆసాములు, కార్మికులు పనులు లేక పస్తులు ఉండే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతి యేటా చెన్నైకి చెందిన చేనేత జౌళి శాఖ విజిలెన్స్ అధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులకు తెగబడుతూ భయాందోళనకు గురి చేస్తున్నారని పవర్ లూమ్స్ వ్యాపారులు, కార్మికులు ఆవేదన చెందుతున్నారు. సాంచలు నడిస్తేనే పొట్ట గడిచే పరిస్థితిలో ఉన్న పవర్ లూమ్స్ వ్యాపారులు, కార్మికులు కలర్ చీరలు, టవల్స్ ఉత్పత్తి చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. కలర్ చీరలు, టవల్స్ ఉత్పత్తి చేయడమే నేరంగా పరిగణిస్తూ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు పవర్ లూమ్స్ పై దాడులకు తెగబడడం తమ ఉపాధిని దెబ్బతీస్తుందని వస్త్ర ఉత్పత్తి వ్యాపారులు, కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బతుకమ్మ చీరలు నడిపిన ఇక్కడ నేత కార్మికులు ఆ తర్వాత ఏడాదిన్నరగా ప్రభుత్వం స్వశక్తి మహిళా సంఘం చీరలు ఆర్డర్లు ఇవ్వక సాంచల సవ్వడి లేకుండా పోయింది. దీంతో ఉపాధి దెబ్బతిని ఆందోళన చెందిన నేతన్నలను ఆదుకోవడానికి ప్రస్తుత ప్రభుత్వం స్వశక్తి మహిళా సంఘం చీరల ఆర్డర్లు కల్పించగా, ఇప్పుడిప్పుడే సదరు చీరలను సాంచలపైకి ఎక్కిస్తూ పనులను కొనసాగిస్తున్నారు.

# ఆనంద్ గిరి సుందర ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ఘనంగా సంకష్టహర పూజలు







**గంగాధర సెప్టెంబర్ 10 (పిసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు మధురానగర్ (గంగాధర X రోడ్) లోని శ్రీ ఆనందగిరి సుందరశాస్తా అయ్యప్పస్వామి మందిరంలో సంకటహర చతుర్దశి సందర్భంగా గణపతిపూజ అర్చన, పాలాభిషేకం, పంచామృతాభిషేకం, ఫలాభిషేకం, పుష్పాభిషేకం చేపించిన నరేందర్, వివేక్ శుక్ల అయ్యగార్లు.. తదనంతరం సహస్ర మోదక నైవేద్యం నివేదన.. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.

# పేద మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలి



## రెనోవా బన్ను క్యాన్సర్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నాయిని



**హన్మకొండ సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యు న్యూస్):** రాష్ట్రంలో అతిపెద్ద రెండో నగరమైన వరంగల్, హనుమకొండ, కాజీపేట లో అత్యాధునిక సౌకర్యాలతో మెరుగైన వైద్య సదుపాయాలు ఏర్పాటు జరుగుతున్నాయని వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రోజున వరంగల్ పశ్చిమ నియోజక వర్గ పరిధిలోని ములుగు రోడ్డు వద్ద నూతనంగా నిర్మించిన రెనోవా బన్ను క్యాన్సర్ దవాఖానను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కుమార్తె డాక్టర్ గోదా విష్ణు వర్ధన్, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ వి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథులుగా హాజరై హాస్పిటల్ ప్రారంభించారు. నూతన మెడికల్ విధానం తో వస్తున్న రెనోవా బన్ను యాజమాన్యం పేద మధ్య తరగతి ప్రజలకు అందు బాటులో వైద్య సేవలను అందించేందుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే నాయిని పిలుపునిచ్చారు. దవాఖానాలో ఏర్పాటు చేసిన సరికొత్త సాంకేతిక ఈ సందర్భంగా పరిశీలించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉందన్నారు. ప్రభుత్వ దవాఖానలతో పాటు ప్రైవేట్ దవాఖానల్లో ఆరోగ్యశ్రీ సేవలను మరింత విస్తృతం చేస్తామని ముఖ్యమంత్రి వైద్యరంగం లో నూతన ఒరవడి సృష్టించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలను చేపట్టిందన్నారు. ఇప్పటికే నియోజక వర్గంలో వైద్య రంగంలో మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ కొత్త దవాఖానాల ద్వారా స్థానికులుగా ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం, స్థానిక వైద్యులే ఈ హాస్పిటల్ సమూహంగా నడిపించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వైద్య రంగంలో ప్రభుత్వ ఆలోచన, ప్రైవేటు ఆసుపత్రుల ఆలోచన ఒక్కటే అని అందుబాటు మెరుగైన వైద్య సేవలను అందించడమే అని పేర్కొన్నారు. డాక్టర్ నాయిని గోదా మాట్లాడుతూ మన ప్రాంత యువ వైద్యులను భాగస్వామ్యం చేస్తూ దవాఖాన ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. నేను వైద్య వృత్తిలో ఉన్న తరుణంలో మెరుగైన సాంకేతికతను తీసుకు వరావడం గొప్ప పరిణామం అన్నారు. ప్రారంభ దశలోనే పేద ప్రజలకు వర ప్రదాయినిగా నిలిచి ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉండటం పేద ప్రజలకు మేలు చేస్తుందని తెలిపారు. హనుమకొండ నగరంలో ఇప్పటికే ప్రభుత్వం ఘన నీయమైన అభివృద్ధి చేస్తున్నప్పటికీ కార్పొరేట్ ఆసుపత్రుల అభివృద్ధి చెందడం స్థానికంగా హైదరాబాదు తరహా వైద్య సేవలు ప్రజలకు అందు బాటులోకి వస్తాయన్నారు. వరంగల్ నగరంలో క్యాన్సర్ వ్యాధికి నూతన వైద్య పరికరాలతో అందు బాటులో రావడం ద్వారా రోగులకు మరింత చేరువ అవుతుందని అన్నారు. హాస్పిటల్ చైర్మన్, డైరెక్టర్ లు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద ఇంటికి... ఇందిరమ్మ ఇళ్లు

## విడతల వారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తాం: రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హామీ

## వరంగల్ ఈస్ట్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పత్రాలు అందజేత



**హన్మకొండ సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రతి పేద ఇంటికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని విడతల వారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తామని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హామీ నిచ్చారు. బుధవారం వరంగల్ పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ వరంగల్ ఈస్ట్ లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధి దారుడికి ఐదు లక్షలు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అంద జేస్తుందని వివరించారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపడుతుందన్నారు. ఎన్నికల ముందు నియోజక వర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెర వేరుస్తామని మంత్రి సురేఖ తెలిపారు. వరంగల్ తూర్పు నియోజక వర్గంలో అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. వరంగల్ తూర్పు నియోజక వర్గంలో పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు. నిరు పేదలు గుడిసెలలో, అద్దెకు ఉంటూ సుదీర్ఘ కాలంగా ఇండ్ల నిర్మాణాలకు వేచి చూస్తున్నారన్నారు. అటువంటి పేద వారి కలలను రాష్ట్ర ప్రభుత్వం నిజం చేస్తున్నదని అన్నారు. అధికారం లోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకు వచ్చారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం నిరంతరమని, ఇల్లు రాని నిరుపేదలు నిరుత్సాహపడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి నిరుపేదకు తప్పని సరిగా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడొద్దుల్లా ముందుకు తీసుకెళుతున్నారని మంత్రి సురేఖ తెలిపారు.



# దివ్యాంగుల జీవన ప్రమాణాలు పెంపుపై సర్కార్ ప్రత్యేక దృష్టి



## • మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.



**తిమ్మాపూర్,సెప్టెంబర్10(పీసీడబ్ల్యూ న్యూస్):** దివ్యాంగుల జీవన ప్రమాణాల పెంపుతోపాటు వారికి జీవనోపాధి కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్టు రాష్ట గిరిజన,మైనారిటీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్.ఏం.డి కాలనీలో స్వాతంత్ర సమర యోధుల ట్రస్టీ ఆధ్వర్యంలో నడుపుతున్న మానసిక వికలాంగుల పాఠశాలలో ఎల్వీ.ప్రసాద్ కంటి ఆసుపత్రి సిద్దిపేటశాఖ వారిచే బుధవారం నిర్వహించిన నేత్ర వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యాంగుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ముఖ్యంగా దివ్యాంగుల జీవన ప్రమాణాలను పెంచడం తోపాటు వారికి జీవనోపాధి కల్పించడం కోసం 50 కోట్ల రూ.లు వెచ్చించినట్టు చెప్పారు. ఉదాత్తమైన ఉద్దేశంతో మానసిక వికలాంగుల పాఠశాలను నిర్వహిస్తున్న స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ సభ్యులను మంత్రి అభినందించారు. సేవా భావంతో నిర్వహిస్తున్న ఇలాంటి పాఠశాలలకు ప్రభుత్వ ప్రోత్సాహం తప్పకుండా ఉంటుందన్నారు.తాను మంత్రినయ్యాక కరీంనగర్ లోని మానసిక వికలాంగుల పాఠశాలకు చేయూతనందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి పాఠశాలను పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏనాడూ ఈ పాఠశాలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. పాఠశాలలో పని చేస్తున్న సిబ్బంది జీత భత్యాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో తనకు చోటు దక్కడం వెనుక మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కృషి ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. **దివ్యాంగులను ఆదరించాలి : ఎమ్మెల్యే కవ్వంపల్లి** దివ్యాంగులను ప్రేమతో ఆదరించాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధికి ప్రభుత్వంతోపాటు సేవా సంస్థలు,దాతలు ముందుకు రావల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మానసిక వికలాంగులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏడాది నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఈ సందర్భంగా మంత్రిని కోరారు. దివ్యాంగుల పాఠశాలను నిర్వహిస్తున్న సమరయోధుల ట్రస్ట్ ను ఆయన అభినందించారు. **దివ్యాంగులకు ప్రత్యేక నిధులు : డైరెక్టర్ శైలజ** దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వపరంగా ప్రత్యేక నిధులు ఇస్తున్నామని రాష్ట్ర మానసిక వికలాంగులశాఖ డైరెక్టర్ శైలజ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 60వేలకు పైగా దివ్యాంగులు ఉన్నారన్నారు. బాలభరోసా కార్యక్రమంతో ప్రత్యేకంగా సర్వే చేయించి, 5ఏళ్లలోపు దివ్యాంగులైన పిల్లలను గుర్తించి వారికి సరైన చికిత్స అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమర యోధుల ట్రస్ట్ చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె వీరుల మహోత్సవంలో దళిత వీర్ అవార్డును అందుకున్న చుంచు రాజేందర్

**హన్మకొండ సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యు న్యూస్):** చుండూరు ఊచకోతకు నిరసనగా దేశ వ్యాప్త ఉద్యమాన్ని నిర్మించి పోలీస్ తూటాలకు అమరుడైన కొమ్మెర్ల అనిల్ కుమార్ 34 వ సంస్మరణ సభ, దళిత పల్లె వీరుల మహోత్సవం గుంటూరు లోని సిపిఎం కార్యాలయం లో దళిత బహుజన ఫ్రంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా పని చేసిన డొక్కా మాణిక్య వరప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ, కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మరియు డిబిఎఫ్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ కుమార్,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ చేతుల మీదుగా పల్లె వీరుడు కొమ్మెర్ల అనిల్ కుమార్ ఉద్యమ స్ఫూర్తిగా దళిత పల్లె వీరుల అవార్డును డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ అందుకున్నారు.ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ 1991 సంవత్సరం ఆగష్టు 06 న చుండూర్ లో దళితులపై జరిగిన దాడికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమం నిర్మించడంలో కిలక పాత్ర వహించిన కొమ్మెర్ల అనిల్ కుమార్ ను పోలీసులు పగబట్టి పొట్టన పెట్టుకున్నారన్నారు. ఆయన ఉద్యమ పట్టుదల కు గుర్తుగా దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 10 కొమ్మెర్ల అనిల్ కుమార్ స్మారకార్థంగా దళిత పల్లె వీరులను గుర్తించి అయన లాగా ఉద్యమ స్ఫూర్తితో మరింత సమాజానికి ఉపయోగపడే విధంగా సేవాలందించాలని దళిత పల్లె వీరుల అవార్డులు ఇచ్చి కార్యకర్తలను గౌరవిస్తున్నారన్నారు.ఈ సంవత్సరం లో పల్లె వీరుల అవార్డులో దళిత వీర్ అవార్డు అందుకోవడం నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.



# పారదర్శకంగా జిపివోల కౌన్సిలింగ్

## 123 క్లస్టర్లకు 125 మంది జిపివోల కేటాయింపు



**హన్మకొండ సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ పాలన ఆఫీసర్లు (జిపివోలు) క్లస్టర్లకు కేటాయింపు ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు పారదర్శకంగా నిర్వహించారు. హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని 123 క్లస్టర్లకు జిపిఓల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీతో అధికారులు చేపట్టారు. జిపివో పరీక్ష 128 మంది రాసి ఉత్తీర్ణులు కాగా వారికి క్లస్టర్ కేటాయింపు ప్రక్రియను కలెక్టరేట్ లో నిర్వహించారు. 123 క్లస్టర్లకు గాను 125 మంది జిపివో లను కౌన్సిలింగ్ ద్వారా కేటాయించారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ ఆధ్వర్యంలో సాగింది. 128 మందిలో ముగ్గురు విముఖత చూపించగా 125 మంది జిపివోలు కౌన్సిలింగ్ కు హాజరయ్యారు. 123 క్లస్టర్లకు కౌన్సిలింగ్ ద్వారా కేటాయించబడిన జిపివోలు కౌన్సిలింగ్ నిర్వహణ, కేటాయింపు చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో డి ఆర్ ఓ వైవి గణేష్ తో పాటు కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్, కార్యాలయ సూపరింటెండెంట్ లు నాగరాజు, ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత వీర్ అవార్డు అందుకున్న రౌతు రమేష్



**హన్మకొండ సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యు న్యూస్):** దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ దళిత వీర్ అవార్డును అందుకున్నారు. దళిత బహుజన ఫ్రంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటి అధ్వర్యంలో చుండూర్ దళిత పల్లే వీరుడు కొమ్మర్ల అనిల్ కుమార్ 34 వ వర్దంతి సందర్భంగా పల్లే వీరుల మహోత్సవం బుధవారం గుంటూరు లో జరిగింది. డాక్టర్ అంబేద్కర్ బావ జాలంతో మానవ గౌరవం సాధికారత కొసం పని చెస్తున్న సామజిక ఉద్యమ నేత రౌతు రమేష్ కు దళిత వీర్ అవార్డును తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ మంత్రి డొక్కా మాణిక్య ప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మహోత్సవంలో డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, డిబిఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం బాగ్యరావు, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మకు విప్లవ జోహార్లు

**హన్మకొండ సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ సంఘాల విక్టరీ బాబు చాకలి ఐలమ్మ కు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విక్టరీ బాబు మాట్లాడుతూ అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని ఉత్పత్తి కులాల (బీసీ కులాల) చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడిన వారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువక పోతే ఉన్నత కులాలతో పాటు వారి అనుంగు ఉంపుడు కత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి ఆఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది పండించిన పంట నాది తీసుకెళ్లడానికి దొరెవ్వడు నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడ బాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కుతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ చాటి చెప్పారు అని అన్నారు. ఈ కార్య క్రమంలో 55వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు గుంజ సాయికుమార్, భీమారం గ్రామ టిఆర్ఎస్, అధ్యక్షులు రాయగంటి సురేష్, భీమారం గ్రామ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నాతి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## 8వ వార్డ్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు జంగిలి సతీష్



**పరకాల, సెప్టెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):**

పరకాల మున్సిపాలిటీ పరిధి సీతారాంపురం ఎనిమిదో వార్డులో ఇందిరమ్మ లబ్ధిదారులకు పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ, జంగిలి సతీష్ ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ కాపీలు అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా జంగిలి సతీష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు అందజేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటికైనా ప్రతి పక్షాలు కళ్ళు తెరిచి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను చూసి అభినందించాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో బైరి రాజు, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓ బిసి మేలుకో...

- **బిసి చరిత్ర తెలుసుకో.**
- **ఉద్యమ పోరు అవసరం.**
- **ఓటు నీ ఆయుధం.**
- **ఇన్ని రోజులు పార్టీలు మనల్ని మోసం చేశాయి ఇక పార్టీలను మనం మోసం చేద్దాం.**
- **బీసీ ఓటు బ్యాంకుతో రాజ్యాలు ఏలుతున్న పార్టీలను గద్దె దించి బీసీ రాజ్యాధికారం సాధిద్దాం**



**హన్మకొండ సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యు న్యూస్):** బీసీలారా మన చరిత్ర తెలుసుకోకపోతే, చరిత్రలో బాని సలుగా మిగిలిపోతాం మన హక్కులను కాలరాస్తున్న అగ్రవర్ణ పార్టీల భరతం పడదాం, ఇప్పటికైనా మేలుకో మనకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకో స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు బీసీలకు రాజ్యాధికారం అందరిని ద్రాక్షగా మారింది, మన ఓటుతో రాజ్యమేలు తూ మనల్ని బానిసలుగా మలుస్తున్న ఈ వ్యవస్థను మార్చుదాం కదలిరండి, తెలంగాణ రాష్ట్రంలో బీసీల కోసం జరుగుతున్న పోరాటంలో ప్రజల మమేకం అవసరం, ఇది రాజకీయ అవసరాన్ని కోసం జరుగుతున్న పోరాటం కాదు మన కోసం మన భావితరాల భవిష్యత్తు కోసం జరిగే పోరాటం ఇది రాజ్యాధికారం కోసం మాత్రమే కాదు, మన బీసీల హక్కుల కోసం విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో మనకు రావాల్సినటువంటి వాటాన్ని సాధించడం కోసం ఎవరో బిక్షం వేస్తే తీసుకునే రోజులు కాదు ఇవి పోరాడి మనది మనం సాధించుకుందాం, ఈ దేశంలో అత్యవసర మైనప్పుడు బీసీల కోసం కాక కలేకర్ కమిషన్ ఏర్పాటు చేసి వారి సిఫార్సులను పట్టించు కోకుండా తుంగలోకి తొక్కిన ఈ పార్టీలను బొంద పెడదాం. అనంతరం బీసీల హక్కులే తన ధ్యేయంగా తన జీవితాన్ని త్యాగం చేసిన పీపీ మండల చరిత్రను తెలుసుకుందాం. వారు రాసిన బీపీ మండల్ కమిషన్ ని పూర్తిగా చదివి వారు సిఫార్సు చేసిన అంశాల పైన క్షుణ్ణంగా అధ్యయనం చేద్దాం ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రభుత్వాలు వారు సూచించిన సిఫార్సులో కేవలం ఒక సిఫార్సుని అరకోరగా అమలు చేయడం బీసీలకు రిజర్వేషన్లు వాటాను పంచడం, ఆనాటి ప్రధానమంత్రి విపి సింగ్ ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం అనంతరం అగ్రవర్ణ పార్టీలు ఏకమై బీసీ మండల్ సిఫార్సును వెనక్కు తీసుకునే విధంగా ఇంద్రసేనా కేసులు ముందుకు తీసుకురావడం మనకు రావాల్సినటువంటి వాటాన్ని వెనక్కి తగ్గడం కేవలం 27% వాటానే ఉద్యోగాల్లో అమలు చేయడం కాలక్రమేన బీసీలకు నష్టం జరుగుతూ జరుగుతూ చివరిన 1993లో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రావాల్సిన హక్కులు కేవలం విద్యా ఉద్యోగాలకే పరిమితం అవడం ఉద్యోగ ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్లు అమలు చేయకుండా కుట్ర చేయడం, క్రిమిలేయర్ ద్వారా బీసీల హక్కులను కాలరాయడం కొత్తగా ఈ డబ్ల్యూ ఎస్ కోటాను తీసుకువచ్చి కేవలం అగ్రవర్ణాల పేదలకే అవకాశాలు ఇవ్వడం దొడ్డి దారిన బీసీల హక్కులను దోచుకుపోవడం ఇవన్నీ బీసీలు తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది ఇప్పుడు కాకపోతే మరెప్పుడూ బీసీల్లో చైతన్యం రాకపోతే భవిష్యత్తు అంధకారంగా మారబోతుంది ఓ బీసీల చరిత్ర చరమగీతం పాడే సమయం ఆసన్నమైంది కాబట్టి పిడబ్ల్యూఎస్ కోటను వెంటనే రద్దు చేయాలని బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల అమలు చేసే హక్కులను సాధించుకునే పోరాటాల వైపు ముందుకు పోవాలని ఇది కేవలం తెలంగాణ రాష్ట్రం వరకే కాకుండా దేశవ్యాప్త ఉద్యమంగా మారాల్సిన అవసరం ఉందని నమ్ముతూ ఇప్పటి వరకు పిసిర హక్కుల కోసం పోరాడి అసువులు బాసిన అమర వీరులకు నివాళు లర్పిస్తూ రేపటి రాజ్యాధికారం సాధించి వారికి నిజమైన నివాళులర్పిద్దాం అని బీసీ ప్రజలను కోరుకుంటూ.. తాడిశెట్టి క్రాంతి కుమార్ తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా...

- **తాను చదివిన స్కూల్ సందర్శన మరువలేనిది**
- **ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య**




**పెద్దపల్లి సెప్టెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):-** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి, విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ తాను చదువుకున్న అప్పన్నపేట పాఠశాల ఈ స్థాయికి తెచ్చిందని గుర్తు చేశారు. చదువుకున్న రోజుల్లో జరిగిన సంఘటనలను మననం చేసుకు న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు మెరుగు పరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారు అనేక మంది ఉన్నత స్థానా లకు ఎదిగారని, విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదువుల్లో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యా రంగం పటిష్టానికి పని చేస్తానన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికై మొదటిసారి తాను చదువుకున్న పాఠశా లకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ కొమురయ్య ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.



# బడుగు వర్గాల బలమైన శక్తి చాకలి ఐలమ్మ: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

- **ఘనంగా ఐలమ్మకు వర్ధంతి నివాళి..**
- **పాల్గొన్న కాంగ్రెస్ నేతలు, ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు**

**షాద్ నగర్, సెప్టెంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):-** బతుకు వర్గాల బలమైన శక్తిగా, పోరాట యోధురాలుగా చాకలి ఐలమ్మ చరిత్ర చిరస్మరణీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆమె వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సాహసం, సేవా తత్వం, మానవీయతకు ఐలమ్మ తమ సాహసాల ద్వారా ఉదాహరణగా నిలిచారని ప్రశంసించారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన ప్రజలకు సామాజిక న్యాయం దొరకడం లేదని, చాకలి ఐలమ్మ లాంటి నిస్వార్ధ నాయకులను ఆదర్శంగా తీసుకొని సామాజిక న్యాయం వైపు ప్రభుత్వాలు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చాకలి ఐలమ్మను తమ ప్రచార కోసం వాడుకుంది తప్ప ఆమె ఆదర్శాలను అనుసరించలేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆమె మార్గంలో ఆదర్శవంతంగా ముందుకు నడిచేందుకు అంకితభావంతో ప్రయత్నిస్తుందన్నారు. మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరును పెట్టడమే ఇందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు. రూ. 550 కోట్లతో ఆ విశ్వవిద్యాలయాన్ని అత్యాధునికంగా తయారు చేస్తున్నారని తెలిపారు. చాకలి ఐలమ్మ అంటే కేవలం రజక కుటుంబానికి చెందిన మహిళ కాదని, భారతావని ఆణిముత్యమని, అన్ని కులాలకు, మతాలకు దైవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులను ఆయన అభినందించారు. రజక సంఘం చైర్మన్ రామ్ చందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య,అగ్గనూరు బస్వం, ఆగిర్యాల కృష్ణారెడ్డి, గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు జాకారం చంద్రశేఖర్, చలివేంద్రం పల్లి రాజు, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జాంగారి రవి, మధురాపూర్ శ్రీనివాస్, ఆవుల శివ, పెంటయ్య, బోయ రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మరో బంగ్లాదేశ్‌గా నేపాల్

నేపాల్ మరో బంగ్లాదేశ్‌గా మారుతుందా సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వ నిషేధాన్ని వ్యతిరేకిస్తూ యువత చేపట్టిన ఉద్యమం హింసాత్మకంగా మారడంతో ప్రభుత్వం దిగివచ్చి నిషేధాన్ని ఎత్తివేసినా పరిస్థితులు అదుపులోకి రాలేదు. ఈ నిరసనలు కేవలం సోషల్ మీడియాపై జెన్ జెడ్ యువత చేస్తున్న ఆందోళన మాత్రమే కాదని ప్రభుత్వవర్గాల్లోని అవినీతికి ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత కూడా కారణమని చెబుతున్నారు. తాజాగా మంగళవారం ఉదయం కూడా నేపాల్ రాజధాని ఖాట్మండులో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఖాట్మండులో అధ్యక్షుడు, ప్రధాన మంత్రి, ఇతర మంత్రులు, నాయకుల నివాసాలకు నిప్పు పెట్టారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు ప్రశాంతంగా ఉండాలని ప్రధాని కెపి శర్మ ఓలీ విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. నేతలంతా రాజీనామాలు చేయాల్సిందేనని ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు అరడజను మంది మంత్రులు రాజీనామా చేశారు. ప్రధాని కెపి శర్మ ఓలీకి రాజకీయంగా వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. నిరసనలు హింసాత్మకంగా మారడంతో నైతిక బాధ్యత వహిస్తూ హెూం మంత్రి రమేశ్ లేఖక్ సోమవారం తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వ్యవసాయ మంత్రి రామ్‌నాథ్, నీటిసరఫరా మంత్రి ప్రదీప్ యాదవ్ కూడా రాజీనామా ప్రకటించారు. అయితే ఈ వరుస రాజీనామాలను యువత పట్టించుకోలేదు. కర్ఫ్యూ ఆంక్షలున్నా సరే ముందుకుసాగి రాజీనామా చేసిన వాళ్లతోపాటు ఇతర నేతల ఇళ్లకు నిప్పంటిస్తున్నారు. అధికారిక నివాసాలనుంచి మంత్రులను హెలికాప్టర్ ద్వారా మరో ప్రాంతానికి తరలిస్తున్నారు. ఈ క్లిష్ట పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రధాని నివాసంనుంచి సురక్షితంగా వెళ్లిపోయేందుకు మిలిటరీ సహాయం కావాలని ప్రధాని ఓలి అడిగినట్టు, అయితే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని ఓలీకి ఆర్మీ చీఫ్ సూచించినట్టు తెలుస్తోంది. ఓలీ రాజీనామా చేస్తే మిలిటరీ రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతుందని ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యం లోనే తనను సురక్షితంగా దేశం దాటించాలనే షరతు మీద ఆయన సైన్యం చెప్పిన ప్రకారం రాజీనామా చేసినట్టు అక్కడి మీడియా కథనాలు వస్తున్నాయి. నేపాల్‌లో 26 సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకిస్తూ యువత నేపాల్ జెన్ జెడ్ ఉద్యమాన్ని చేపట్టడం ప్రభుత్వాన్ని కుదిపేసింది. ఇంత తీవ్రంగా ఉద్యమం సాగడానికి 36 ఏళ్ల సుదన్ గురుంగ్ నాయకత్వమే ప్రధాన కారణం. 2015లో నేపాల్‌లో భారీ భూకంపం వచ్చిన తరువాత 'హమి నేపాల్' అనే సంస్థను సుదన్ గురంగ్ స్థాపించాడు. అప్పటి విపత్తులో సుదన్ తన బిడ్డను కూడా కోల్పోయారు. ఈ సంఘటనతో ఆయన తన జీవితాన్ని ఎన్‌జిఒ వైపు మలుచుకున్నారు. భూకంపం తరువాత సహాయ, పౌరసేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. గతంలో బిపి కొయిరాల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పారదర్శకత కోరుతూ ఘోప క్యాంప్ పేరిట సుదన్ ఆందోళనలు సాగించారు. ఇప్పుడు సామాజిక మాధ్యమాల నిషేధంతో ప్రారంభమైన ఉద్యమాన్ని సరైన దిశలో నడిపించే నాయకత్వం ఆయనదే. 19972012 మధ్య పుట్టిన యువత (జనరేషన్ జెడ్) మొబైల్ ఫోన్ల వినియోగంలో ఎలాంటి ఆంక్షలు కానీ, అడ్డంకులు కానీ ఎదుర్కోలేదు. చదువుల దగ్గరి నుంచి సంపాదనకైనా, సంభాషించుకోవడానికైనా సోషల్ మీడియాపైనే ఆధారపడడం పరిపాటి అయింది. నిజ జీవితంతో మమేకమైన సోషల్ మీడియాపై నిషేధం విధించేసరికి యువత ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. టిక్‌టాక్, వైబర్ మినహా అన్ని ప్రధాన సోషల్ మీడియా సైట్లనూ నిషేధించడంతో తట్టుకోలేకపోయారు. ఈ నెల 4న ప్రభుత్వం నిషేధం విధించడంతో దానికి వ్యతిరేకంగా టిక్‌టాక్‌లో చర్చ మొదలైంది. ఈ చర్చ కెపి శర్మ ఓలీ ప్రభుత్వ అవినీతివైపు మళ్లింది. ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని, బంధుప్రీతి ఎక్కువైందని, నేతల కొడుకులు, కూతుళ్లు రాజ్యమేలుతున్నారంటూ ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. ఈ పరిణామాల ఫలితంగా యువత ఆందోళన బాటపట్టారు. నిషేధించాల్సింది అవినీతిని కానీ, సోషల్ మీడియాను కాదని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసనలు సాగించారు. అవినీతిపై కదం తొక్కి యువత మంత్రులు, అధికార పార్టీకి చెందిన నేతలే లక్ష్యంగా దాడులకు పాల్పడుతున్నారు.